# హత్య కేసులో నేరస్తునికి పదేళ్ల జైలు శిక్ష

### రూ.10 వేల జరిమానా విధింపు
### ఎస్పీ యోగేష్ గౌతమ్

**మక్తల్, ఏప్రిల్ 17 (ఆంధ్రప్రభ):** నారాయణపేట జిల్లా ప్రధాన న్యాయమూర్తి మహమ్మద్ అబ్దుల్ రఫీ నేరస్తుడైన గోపి మల్లేష్ పై హత్య కేసులో నేరము నిరూపణ అయినందున నేరస్తునికి 10 సంవత్సరాల జైలు శిక్షతోపాటు 10 వేల రూపాయల జరిమానా విధిస్తూ గురువారం తీర్పు విలువరించడం జరిగిందని జిల్లా ఎస్పీ యోగేష్ గౌతమ్ తెలిపారు.కేసు వివరాలను ఎస్పీ వెళ్ళడిస్తూ మక్తల్ మండలంలోని పసుపుల గ్రామానికి చెందిన ఫిర్యాదుదారుడు బి. నర్సింహులు అనే వ్యక్తి సొంత అక్క నింగమ్మ ను అదే గ్రామానికి చెందిన లక్ష్మప్ప అనే వ్యక్తికి ఇచ్చి వివాహం చేయగా వారికి ఇద్దరు కూతుర్లు రేణుక , శిరీష ఉన్నారని తెలిపారు. మా అక్క 10 సంవత్సరాల క్రితం అనారోగ్య కారణాల వల్ల చనిపోయినందున రేణుకను జడ్చర్ల ఆలూరు గ్రామానికి చెందిన గోపి మల్లేష్ (30) అనే వ్యక్తికి నాలుగు సంవత్సరాల క్రితం రేణుక తో పెళ్లి చేసి ఇల్లరికం తెచ్చుకోవడం జరిగింది న్నారు. నిందితుడు పొలం పనులు చేయడం లేదని మా బావ (లక్ష్మ) తరచుగా మందలించే వాడని అయితే 14 జులై 2023 నాడు మా బావ గోపి మల్లేష్ రేణుక పొలం పనులకు కూలి వాళ్లతో వెళ్లగా అక్కడ చెట్టు కింద ఖాళీగా కూర్చున్న గోపి మల్లేష్ నీ ఆవులకు గడ్డి మేతగా వేయమని చెప్పినందున, నాకు మళ్ళీ పని చెప్తావా నేను నిన్ను చంపేస్తే నాకు ఎవరు ఎదురు చెప్పేవాళ్ళు ఉండారాని కట్టెతో తలపై బలంగా కొట్టగా అతడు అక్కడికక్కడే కింద పడగా వెంటనే ఆసుపత్రికి తరలిస్తున్న సమయంలో మార్గమధ్యలో చనిపోవడం జరిగిందని తెలిపారు.ఈ సంఘటన పై బావని కొట్టి చంపినందున గోపి మల్లేష్ పై చట్ట ప్రకారం చర్యలు తీసుకోవాలని 15 జులై 2023 నాడు మక్తల్ పోలీస్‌స్టేషన్లో ఫిర్యాదు ఇవ్వగా అప్పటి ఎస్సై పర్వతాలు కేసు నమోదు చేయగా, సిఐ రామ్ లాల్ కేస్ ఇన్వెస్టిగేషన్ చేసి కోర్టులో చార్జిషీట్ నమోదు చేయడం జరిగిందని ఎస్పీ స్పష్టం చేశారు. అయితే ప్రస్తుత ఎస్సై వై.భాగ్యలక్ష్మి రెడ్డి, సిఐ రామ్ లాల్ ఆదేశాల మేరకు కోర్టు లైజనింగ్ ఆఫీసర్ కృష్ణయ్య గౌడ్, సిడిఓ లు భీమ్ రాజ్, కబీర్ లు కోర్టులో సాక్షులను ప్రవేశపెట్టగా పబ్లిక్ ప్రాసిక్యూటర్ ఆకుల బాలప్ప కోర్టులో వాదన వినిపించగా నేరస్తునిపై నేరం నిరూపణైనందున జిల్లా ప్రధాన న్యాయమూర్తి పై విధంగా తీర్పు వెలువరించడం జరిగిందని ఎస్పీ తెలిపారు. ఈ కేసులో బాగా పనిచేసిన పోలీస్ అధికారులను పబ్లిక్ ప్రాసిక్యూటర్ ను ఎస్పీ యోగేష్ గౌతమ్ అభినందిస్తూ త్వరలో రివార్డు ఇవ్వడం జరుగుతుందని తెలిపారు.



## సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరం



చెక్కులు అంజేస్తున్న మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ సరితమ్మ

**మల్దకల్, ఏప్రిల్ 17 (ఆంధ్ర ప్రభ):** సీఎంఆర్ఎఫ్ పేద, మధ్య తరగతి ప్రజలకు వరంగా మారిందని జెడ్పి మాజీ చైర్ పర్సన్, కాంగ్రెస్ పార్టీ గద్వాల నియోజకవర్గ ఇంచార్జి సరితమ్మ అన్నారు.గురువారం కాంగ్రెస్ పార్టీ సరితమ్మ క్యాంప్ కార్యాలయంలో ధరూర్, మల్దకల్ మండలాలలోని పలు గ్రామాలకు చెందిన 35 మంది లబ్దిదారులకు 15,03,100/ రూపాయల సిఎం రిలీఫ్ ఫండ్ చెక్కులను సరితమ్మ చేతులమీదుగా పంపిణీ చేశారు.. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు డి.ఆర్.శ్రీధర్, పెద్దపల్లి అల్వాల రాజశేఖర్ రెడ్డి, పటేల్ శ్రీనివాసులు, గోనుపాడు శ్రీనివాస్ గౌడ్,చింతరేవుల సురేష్,సద్దనోమ్‌పల్లి గోపాల్, పాతపాలెం ఆనంద్ గౌడ్,అంగడి ఆంజనేయులు, పోస్ట్ వెంకట్రాములు, మాజీ సర్పంచ్ పార్వతమ్మ,.డిటిడిసి నర్సింహులు, టిఎన్ఆర్ జగదీష్, గోపాల్, గుడ్డెందొడ్డి నర్సింహులు,ఎల్కూర్ నర్సింహులు, తిమ్మప్ప,భగవంత, అయ్యప్ప,గార్లపాడు మల్లేష్,సిక్కిల మల్దకల్, ఆంజనేయులు, లక్ష్మణ,జంగిలప్ప, రంగస్వామి గౌడ్,కపట్రాల వెంకట్రాములు ఉన్నారు..

## రెండు బైకులు ఢీ : ఇద్దరికీ తీవ్ర గాయాలు

**ధరూరు, ఏప్రిల్ 17: ఆంధ్రప్రభ :** ధరూర్ మండల కేంద్రంలో ఇండియన్ ఆయిల్ పెట్రోల్ బంక్ ఎదురుగా గద్వాల - ధరూర్ రోడ్డులో రెండు బైకులు ఢీకొని మాల్దొడ్డి గ్రామానికి చెందిన రాము మరియు ఔ.్. దొడ్డి గ్రామానికి చెందిన రేవన్న కు తీవ్ర గాయాలయ్యాయి. ఒకరికి కాలు విరగగా మరొకరి పరిస్థితి విషమంగా ఉన్నట్లు ప్రత్యక్ష సాక్షులు తెలియజేశారు. రోడ్డుపై ఉన్న గుంతలను తప్పించబోయి ప్రమాదం జరిగినట్లు తెలియజేశారు. ధరూర్ మండల కేంద్రంలోని గద్వాల్ వెళ్లే దారిలో చాలావరకు గుంతలు పడ్డాయి వాటిని వల్ల ఇలాంటి ప్రమాదాలు జరుగుతున్నాయి. అధికారులు వెంటనే గుంతలు పూడ్చి బాగు చేసి ఇటువంటి ప్రమాదాల బారిన పడకుండా చూడాలని వాహనదారులు కోరారు.



క్షతగాత్రుడిని ఆస్పత్రికి తరలిస్తున్న దృశ్యం

## సీఎంఆర్ఎఫ్ చెక్కు అందించిన ఎమ్మెల్యే

**అలంపూర్ రూరల్ఏప్రిల్ 17 (ఆంధ్రప్రభ) :** అలం పూర్ నియోజకవర్గంలోని ఎర్రవల్లి మండల కేంద్రానికి చెందిన భగవాన్‌కి సీఎం ఆర్ఎఫ్ ద్వారా రూ.19,500/ చెక్కును కుటుంబ సభ్యులకు అందించడం జరిగింది. ఎమ్మెల్యే తో పాటు బిఆర్ఎస్ పార్టీ నాయకులు వావిలాల రంగారెడ్డి, బుక్కపురం నరేంద్ర రెడ్డి ఎర్రవల్లి పల్లె రాజు మరియు బీచుపల్లి అంజి ముదిరాజ్, వేణు చారి, వినోద్ కుమార్ గౌడ్ ఉన్నారు.



చెక్కుల అందజేస్తున్న ఎమ్మెల్యే విజేయుడు

## ఆలయాలను దర్శించుకున్న ఉపాధ్యాయ ఎమ్మెల్సీ

**అలంపూర్ ఏప్రిల్ 17 (ఆంధ్రప్రభ):** అష్టదశ శక్తిపీఠాలలో ఐదవ శక్తిపీఠమైన శ్రీ జోగులాంబ దేవి బాల బ్రహ్మేశ్వర స్వామి ఆలయాలను ఉమ్మడి నల్లగొండ జిల్లా ఉపాధ్యాయుల ఎమ్మెల్సీ అమ్మవారి స్వామివారి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. అంతకుముందు వీరికి ఆలయ అర్చకులు పూర్ణకుంభంతో స్వాగతం పలికారు. అమ్మవారి ఆలయంలో కుంకుమార్చన పూజలు స్వామివారి ఆలయంలో అభిషేకాలు నిర్వహించారు. ఆలయాల విశిష్టతల గురించి అర్చకులు వారికి వివరించారు. ఈ కార్యక్రమంలో తదితరులు ఉన్నారు.



## టెట్ ఫీజును పెంచి నిరుద్యోగుల జీవితాలతో చెలగాటమాడుతున్న ప్రభుత్వం

- తక్షణమే టెట్ ఫీజు తగ్గించాలని నిరసన
- బీఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు, జిల్లా కోఆర్డినేటర్ కురువ పల్లయ్య

**గద్వాల (ప్రతినిధి)ఏప్రిల్ 17 (ఆంధ్రప్రభ)** తక్షణమే టెట్ ఫీజును తగ్గించాలని గద్వాల జిల్లా కేంద్రంలోని జిల్లా గ్రంధాలయం దగ్గర నిరుద్యోగులతో కలిసి నిరసన తెలిపారు బిఆర్ఎస్వి రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య. ఈ సందర్భంగా రాష్ట్ర నాయకులు కురువ పల్లయ్య మాట్లాడుతూ..ఎన్నికల హామీలో భాగంగా నిరుద్యోగులను రెచ్చగొట్టి మేము గద్దెనెక్కితే తక్షణమే మీకు టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్ (టెట్) పరీక్షకు ఫీజు లేకుండా ఉచితంగా ఆన్ లైన్ లో అప్లై చేసుకుంటామని మాట ఇచ్చి ఈనాడు మోసం చేస్తూ పేపర్ కు 750/ రెండు పేపర్లు కలిపి రూపాయలు టెట్ ఫీజు తీసుకోవడం ఇది నిట్టనిలుగా నిరు ద్యోగులను ముంచడమే అన్నారు. మండిపడ్డారు. కేసీఆర్ నోటిఫికేషన్లు ఇచ్చిన ఉద్యోగాలకు నియామక పత్రాలు అందజేసి తామే ఉద్యోగాలు ఇచ్చినట్టు రేవంత్ రెడ్డి ప్రభుత్వం బిల్డప్ ఇస్తున్నదన్నారు.



మాట్లాడుతున్న కురువ పల్లయ్య

**ఒక నోటిఫికేషన్ ఇవ్వని జాబ్ క్యాలెండర్ ఇదే.**

కాంగ్రెస్ ప్రభుత్వం అసెంబ్లీ లో ఎంతో అట్టహాసంగా ప్రకటించిన 2024-25 జాబ్ క్యాలెండర్ ప్రకారం ఒక నోటిఫికేషన్ కూడా ఇప్పటివరకు విడుదల కాలేదు. ఈ విధంగా ఒక నోటిఫికేషన్ కూడా ఇవ్వని జాబ్ క్యాలెండర్ గా రికార్డు ఎక్కిందన్నారు. అక్టోబర్లో గ్రూప్ 1 కొత్త నోటిఫికేషన్ ఇస్తామన్నారు కానీ ఇవ్వలేదన్నారు. విద్యుత్ సంస్థల్లో ఇంజినీరింగ్ పోస్ట్ ల భర్తీ నోటిఫికేషన్లు జారి చేయాల్సి ఉండగా అది జాడలేదన్నారు.జాబ్ క్యాలెండర్ పై డిప్యూటీ సీఎం బట్టి విక్రమార్క అసెంబ్లీలో కేవలం ప్రకటన మాత్రమే చేసి చేతులు దులుపుకోవడం అంటే నిరుద్యోగులను నిండా ముచ్చటమే అని అన్నారు. కచ్చితంగా భవిష్యత్తులో మీరు నిరుద్యోగులకు ఏవైతే హామీ ఇచ్చారో వాటిని నెరవేర్చే వరకు బిఆర్ఎస్వి పోరాటం చేస్తుందని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో మహేష్, మాధవ్, నరేష్, చిన్నారి, చక్రవర్తి, మరియు టెట్ కు గ్రంధాలయం లో ప్రిపేర్ అవుతున్న నిరుద్యోగులు తదితరులు ఉన్నారు.

## పోషణ పక్షోత్సవాలు

**మల్దకల్, ఏప్రిల్ 17 (ఆంధ్ర ప్రభ) :** మల్దకల్ మండలం నాగర్ దొడ్డి , అంగన్వాడీ కేంద్రాల్లో పోషణ పక్షోత్సవాలు కార్యక్రమంలో భాగంగా అంగన్వాడీ కేంద్రాల్లో స్కూల్ డే/ ఈసీసీఈ అక్టివిటీస్ నిర్వహించడమైనది.ఈ కార్యక్రమంలో మల్దకల్ ప్రాజెక్ట్ సిడిపిఓ హేమలత ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు.సిడిపిఓ మాట్లాడుతూ గ్రామంలో ఉన్న గర్భిణీ బాలింతలు, సరైన సమయంలో సరైన పోషకాలతో కూడిన ఆహారం తీసుకున్నట్లయితే పుట్టబోయే బిడ్డలు ఆరోగ్యంగా జన్మిస్తుందన్నారు. కార్యక్ర మంలోసూపర్వైజర్ నాగరాణి కార్యక్రమంలో సిడిపిఓ హేమలత, ఐసిడియస్ సూపర్వైజర్ నాగరాణి, పాల్గొన్నారు. గ్రామ కార్యదర్శి సరిత,ఉపాధ్యాయులు రామకృష్ణప్ప ఏ ఎన్ ఎం అరుణ, వినోద అంగన్వాడీ టీచర్ వనజాక్షి, హజరయ్యారు..

## వివాహ వేడుకకు హాజరైన ఎమ్మెల్సీ, ఎమ్మెల్యే



**అలంపూర్ రూరల్ఏప్రిల్ 17 (ఆంధ్రప్రభ)**

జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ మండల పరిధిలోని సింగవరం గ్రామానికి చెందిన నాగేశ్వర్ రెడ్డి గారి కుమార్తె (మానస వెడ్స్ అక్షిత్ రెడ్డి )ల వివాహ వేడుకకు హాజరై ఎమ్మెల్సీ చల్లా వెంకట్రామిరెడ్డి ఎమ్మెల్యే విజేయుడు హరనాథ్ రెడ్డి నూతన వధూవరులను ఆశీర్వదించారుఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ నాయకులు పరమేశ్వర రెడ్డి గజేందర్ రెడ్డి నాగేశ్వర్ రెడ్డి రగు రెడ్డి కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థులకు కంప్యూటర్ అందజేత



అందజేస్తున్న వ్యవసాయ కమిషన్ సభ్యులు భవాని రెడ్డి..

**వంగూర్ ఏప్రిల్ 17( ఆంధ్రప్రభ)** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ కమిషన్ సభ్యులు విద్యార్థులు మంచిగా చదువుకొని వారి భవిష్యత్తును పునాదిగా నిలుపుకోవడానికి వ్యవసాయ కమిషన్ సభ్యులు భవాని రెడ్డి లక్ష రూపాయల విలువ గల కంప్యూటర్లు వ్యవసాయ కమిషన్ సభ్యులు కే వి ఎన్ రెడ్డి చేతుల మీదుగా మండలంలోని డిండి చింతపల్లి గ్రామం లోని జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థులకు ఉచితంగా కంప్యూటర్లో అందించారు. వ్యవసాయ కమిషన్ సభ్యులు భవానీ రెడ్డికి గ్రామస్తులు ఉపాధ్యాయులు విద్యార్థుల తల్లిదండ్రులు పెద్ద ఎత్తున కృతజ్ఞతలు తెలిపారు.

## రజతోత్సవ సభకు పెద్ద ఎత్తున తరలిరావాలి

### బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి బాసు శ్యామల హనుమంతు నాయుడు

**గద్వాల (ప్రతినిధి)ఏప్రిల్ 17 (ఆంధ్రప్రభ)** జోగులాంబ గద్వాల జిల్లా:ఈనెల 27న వరంగల్ లో జరిగే బీఆర్ఎస్ పార్టీ రజతోత్సవ సభ కు నియోజకవర్గం నుంచి గులాబీ దండు భారీ సంఖ్యలో కదం తొక్కాలని బాసు శ్యామల హనుమంతు నాయుడు పిలుపునిచ్చారు. గురువారం గద్వాల నియోజకవర్గం, గట్టు మండలం, బోయలగుడ్డెం గ్రామంలో చలో వరంగల్ సభపై కార్యకర్తల సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరయ్యారు. అంతకుముందు, బాసు హనుమంతు నాయుడును బిఆర్ఎస్ పార్టీ యువ నాయకులు వాల్మీకి నాగరాజు గ్రామస్తులతో కలిసి, బాణసంచా కాల్చి పెద్ద ఎత్తున స్వాగతం పలికారు. అనంతరం గట్టుమీద వెలిసిన శ్రీశ్రీశ్రీ లక్ష్మీవెంకటేశ్వర స్వామి దేవస్థాన ఆవరణలో ప్రచార రథానికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ..వరంగల్ సభకు గ్రామ గ్రామాల నుంచి పెద్ద ఎత్తున తరలిరావాలని వారు అన్నారు. వరంగల్ సభకు బయలుదేరే ముందు గ్రామాలలో బిఆర్ఎస్ పార్టీ జెండాను ఆవిష్కరించుకొని బస్సు లలో బయలుదేరాలని సూచించారు. ఈ కార్యక్రమంలో చక్రధర్ రావు, మోనేష్, అంగడి బస్సరాజు, డి.శేఖర్ నాయుడు, వెంకటేష్ నాయుడు, గంజిపేట రాజు, జై సింహా రెడ్డి, ఎస్.రాము నాయుడు, బాసు గోపాల్, రాజు నాయుడు, శ్రీరాములు, తిరుమలేష్, రాయపురం వీరేష్, వాల్మీకి నాగరాజు, ఎం.డి.వాజ్, తిమ్మప్ప గౌడ్, ముని మౌర్య, నరసింహులు, బికె.వీరేష్, లింగన్న, శేఖర్ గౌడ్, మాజీ సర్పంచులు, ఎంపిటిసిలు,వార్డ్ మెంబర్లు,పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు, యూత్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.



సభకు తరలివెళ్తున్న బీఆర్ఎస్ నాయకులు


**శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్**

నమోదిత కార్యాలయం: 501, సల్‌కాన్ అరుం, జసోలా జిల్లా సెంటర్, కొత్తఢిల్లీ-110025 సిఐఎన్ : యు65900డిఎల్2020పిఎల్‌సి366027

**వేలం ప్రకటన**

శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ యొక్క దిగువ తెల్పిన రుణగ్రహీతలకు ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంక్ వారి నుండి వారిచే పొందిన బంగారంపై రుణం/లు బ్యాంకు వారిచే జారీచేయబడిన వ్యక్తిగత నోటీసులతో సహా వివిధ డిమాండ్లు మరియు నోటీసులు ఇచ్చినప్పటికి వారిచే సర్దుబాటు చేయబడలేదు రుణగ్రహీతలందరికి ఇందుమూలముగా తెలియజేయునది ఏమనగా బ్యాంకు వారితో సెక్యూరిటీగా ఉంచిన బంగారు అభరణాలు వేలం వేయుటకు నిర్ణయించబడినది మరియు రుణాలు పొందిన శాఖ ఆవరణలలో తదనుగుణంగా ఉ॥11.00గం॥లకు వేలం తేదీగా నిర్ణయించబడినది. రుణగ్రహీతలతో సహా అందరు ఖాతాదారులు మరియు యావన్మంది ప్రజలు వేలం యొక్క నియమనిబంధనల ప్రకారం ఈ వేలంలో పాల్గొనగలరు.

**వేలం తేది : 28-ఏప్రిల్-2025న ఉ॥11.00గం॥లకు**

| క్ర.సం. | శాఖ | ఖాతా నెం. | ఖాతాదారుని పేరు |
|---|---|---|---|
| 1 | జూబ్లీహిల్స్ | 103942513822 | పోతి. |
| 2 | జూబ్లీహిల్స్ | 103942513769 | పోతి. |

ఎటువంటి ముందస్తు నోటీస్లు లేకుండా వేలం నుండి ఏదేని ఖాతాను తొలగించుట లేదా రద్దు చేయుటకు బ్యాంకు వారు హక్కు కలిగి ఉన్నారు.

సం/- అధీకృత అధికారి, శివాలిక్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్